## ఖుత్బా జుమా సారాంశము 25-04-2014

తషహ్హుద్ తఅవ్వుజ్ మరియు సూరా ఫాతిహా తరువాత సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ఉపదేశించారు.

తన విశ్వసనీయత వలన ఒక ప్రత్యేక స్థానం పొందిన ఒక ప్రియమైన వ్యక్తి గూర్చి నేనిప్పుడు ప్రస్తావించదలచితిని. వారు సంస్థ నిస్వార్థ సేవకులై యుండిరి. రెండు రోజుల క్రితం వారు చనిపోయిరి. **انا للہ وانا الیہ راجعون** ప్రతి వ్యక్తి తమ జీవితమును గడుపుటకు కృషి చేసినవారు. ఎంత అదృష్టవంతులు, ప్రతిజ్ఞ చేసినప్పుడు శక్తి మేర తమ ప్రతిజ్ఞలను పూర్తి చేయుటకు ప్రయత్నింతురు. మతసేవతో పాటు మానవ సేవ చేయుటకు కృషి చేయుదురు. అనేకులు ప్రశంసించిన వారిలో చేరుదురు. కనుక ఆన్ హజ్రత్ స.అ.స. వచనానుసారము ఇటువంటి వారు తప్పక స్వర్గములో ప్రవేశింతురు. సంస్థ సేవకులు, ఖలీఫాల హయాములో వారికి గొప్ప సహాయకులుగా నున్న, ఆత్మాభిమానము గల వీరు మన సోదరుడు జ.,గౌ॥ మహ్మూద్ అహ్మద్ షాహిద్ గారు వీరిని మహ్మూద్ బంగాలిగా పాకస్తాన్ లో అధికులు ఎరుగుదురు. ఇప్పుడు వారు ఆస్ట్రేలియా సంస్థ అధ్యక్షులుగా నుండిరి. అక్కడే బుదవారం రోజున ఏప్రిల్ 23 న మరణించిరి.

**انا للہ وانا الیہ راجعون**

వారి మరణము తర్వాత నాకు వచ్చిన మొదటి ఉత్తరములో ఒక వ్యక్తి వారు ఖలీఫాకు విశ్వసనీయులుగా వున్నట్లు మమ్ములను కూడ చేయుగాక అని వ్రాసేను. వారు నాడి వలే నడిచేవారని నేను సమాధానమిత్తిని. ఈ ఆదేశము ఇలా ఎందుకొచ్చెననే ఆలోచన కూడ వచ్చేది కాదు. తన ఇష్టానికి వ్యతిరేకమైనను ఆ మాటను అనుసరించేవారు. వారి వ్యాధి, మరణము గురించి కొన్ని వివరములు తెలిపెదను. ఏప్రిల్ 22 న మషన్ హౌజ్ సిడ్నిలో అసర్ నమాజ్ కు మసీదు వైపు పోవుచుండగా కొంచం నడిచి అస్వస్థత భావించి తరిగి ఇంటికి వచ్చిరి. ఇంటికి చేరుకోగానే బ్రేన్ హెంబ్రజ్ తీవ్ర దాడి జరిగెను. షుగర్, ప్లెషర్ ఇంతకు ముందే యుండెను. ఆసుపత్రి తీసుకెళ్ళి వెంటిలేటర్ మీద వుంచబడిరి. తల, మెదడులో ఏ భాగములో బ్రేన్ హెంబ్రజ్ వున్నదో అక్కడి నుండి స్వస్థత అసాధ్యమని వైద్యులు చెప్పిరి. 24గం॥ లు మాత్రమే ప్రయత్నించగలరని నేను వారికి చెప్పితిని 24 గం॥ తర్వాత మిషన్లు దించిన 2 నిమిషాలకే వారు అల్లాహ్ ఆస్థానములో చేరిరి.

వారి పరిచయు ఇట్లు గలదు. 18 నవంబరు 1948 తేదీన బంగ్లాదేశ్, జిల్లా చాంద్‌పూర్‌లోని ఒక గ్రామము చారుఖయ్యాలో మహ్మూద్ గారు జన్మించిరి. వారి తండ్రి అబుల్ ఖైర్ ముహమ్మద్ ముహిబ్బుల్లాహ్ గారు 1943 సం॥ లో అహ్మదియ్య జమాతులో చేరిరి. మొదట వారి పేరు అబుల్ ఖైర్ ముహమ్మద్ యుండగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) వారి పేరులో ముహిబ్బుల్లాహ్ ను చేర్చిరి. ఆ ప్రాంతములో మొట్ట మొదటి అహ్మదీ వీరే. వీరు తమ ప్రాంతములో గొప్ప విద్యావంతులుగా నుండిరి. వారికి ప్రచార అభిలాష అధికముగా నుండెను. తన ప్రచారముతో తన తండ్రి అనగా మహ్మూద్ గారి తాతను అహ్మదియ్య కాంతితో ప్రకాశింపజేసిరి. వీరు ఆ కాలములో సహరన్‌పూర్ ఉత్తర ప్రదేశ్ లో చదువుకొనుటకు పోయి యుండిరి. అక్కడ వారికి అహ్మదియ్యత్ గురించి తెలిసెను. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) జీవితములోని విషయము. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను దర్శించు కోరిక వీరి తాతకు కలిగెను. కాని వారు చదువుకుంటున్న ప్రాంతపు అధికారులు వారిని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తో కలిసేందుకు అనుమతి

ఇవ్వలేదు. అహ్మది అయిన తర్వాత ప్రజలు ఈ అనుగ్రహముతో మమ్ములను దూరముంచ దలచిరి కాని అల్లాహ్ మాకు ఈ అనుగ్రహము కలిగించెనని అనే వారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రిజియల్లాహు అన్హు పిలుపు మేరకు గౌ॥ మహ్మూద్ అహ్మద్ గారి తండ్రి వారిని " వఖ్ఫే అవులాద్ " ప్రకారము 1954 లో సమర్పించిరి. కీ.శే. మహ్మూద్ షాహిద్ గారు ప్రాధమిక విద్య లేమ ప్రాంతములోనే పొందిరి. 1962 లో బాల్యములోనే అహ్మదియ్య కళాశాల రబ్వాలో ప్రవేశము పొందిరి. 1974 లో వారు షాహిద్ పట్టా పొందిరి. వారి వివాహము 1977 లో కీ.శే మౌల్వి ముహమ్మద్ మాజి అధ్యక్షులు బంగ్లాదేశ్ గారి కూతురు హాజిరహ్ తో అయినది. వారికి 3 కుమార్తెలు , ఒక కుమారుడు. అల్లాహ్ దయానుసారము అందరు వివాహితులే. సంస్థ సేవలో ఉత్సాహముంతో పాల్గొంటున్నారు.

మహ్మూద్ అహ్మద్ గారు తన ప్రాథమిక జీవిత విషయాలను తన అల్లుదుకు వ్రాయించిరి. విద్యార్థి దశలో ఫుట్‌బాల్ ఆడుచుండగా మోకాలికి గట్టిగా దెబ్బ తగిలెను. అనారోగ్యము వలన తిరిగి తూర్పు బెంగాల్ వెళ్లిపోయిరి. ఆ కాలములో రబ్వా వాతావరణము చాలా కఠినముగా నుండెను. ఉప్పు నీరు తప్ప మంచి నీరు లభ్యముకాకుండెను. తరచు వారి కడుపులో నొప్పి కలిగేది. తలిదండ్రులు దూరముండేవారు. పిన్న వయసు వలన తల్లిదండ్రులు గుర్తు వచ్చేవారు. గాయాల వలన బంగ్లాదేశ్ వెళ్ళిపోయిరి. తిరిగి రబ్వా వచ్చె కోరిక లేకుండెను.ఆ కాలములో ప్రిన్సిపాల్ గా నున్న సయ్యద్ మీర్ దావూద్ అహ్మద్ గారు తరచు ఉత్తరములు వ్రాసేవారు. మరల కళాశాలలో చేరవలెనని కృషి చేసెరి. అందువలన వారు మరల తిరిగి వచ్చిరి. నా తండ్రి దుఆల గట్టి ప్రభావము నా జీవితము పై నుండెనని వారినే వారనే వారు. రబ్వాలో వున్నప్పుడు వారు తండ్రికి ఇట్లు వ్రాసిరి. రబ్వా వాతావరణం చాలా కఠినముగా గలదు. నీళ్లు లేవు, వేడి గలదు. ఆహార ఇబ్బందులు గలవు మొ॥ దీనికి సమాధానముగా వారి తండ్రి గౌ॥ ముహిబ్బుల్లాహ్ గారు ఇట్లు వ్రాసిరి. మక్కాలో కూడ చాలా బాధాకర పరిస్థితులే యుండెను. సూర ఇబ్రాహీం సూక్తి చదివిరి. ربنا انی اسکنت من ذریتی بواد غیر ذی زرع దీని ఆధారముగా వారిట్లు హితబోధ చేసిరి. అల్లాహ్ ఖలీఫా ఏర్పరచిన నగరములో వుండనిచో తండ్రితో సంబంధము లేనట్టే. ఆ తర్వాత నా జీవితములో చాలా మార్పు వచ్చెనని వారనే వారు.

వారి తర్వాత ఆస్ట్రేలియా తాత్కాలిక అధ్యక్షులు ఖాలిద్ సైఫుల్లాహ్ గారిట్లు వ్రాసిరి. ఒక సందర్భమున మహ్మూద్ బంగాలీ గారు స్వయాన వారికిట్లు తెలిపిరి. 1979లో అంతర్జాతీయ ఖుద్దాముల్ అహ్మదియ్య అధ్యక్ష ఎన్నికలలో వారు ఓట్ల ప్రకారము 5వ నంబరు లో వుండిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లా తాలా వారిని చాలా ఆప్యాయతతో చూసేవారు. హుజూర్ వారిని పిలిచి ఇవ్వాల సాయంత్రం వరకు అధికంగా పశ్చత్తాపము చదవమని అనిరి. నాతో ఏ తప్పు జరిగినదో అని నేను చాలా భయపడితిని. 5వ నంబరులో వున్నను నన్ను అధ్యక్షులుగా హుజూర్ ప్రకటించినప్పుడు హుజూర్ ఈ విధముగా నిరాడంబరత వైపు నా దృష్టి మరల్చిరని నాకు అర్థమైనది. పదవిలో ఎన్నుకోబడిన వారందరికి ఇందులో గుణపాఠము గలదు.నిరాడంబరత సదావుండుటకు, ఉత్తమ రీతిలో సేవ చేయు అనుగ్రహము కలుగుటకు పశ్చత్తాపము, దురూద్ అధికముగా చదువ వలసిన అవసరము గలదు.

ఆ కాలములో ప్రపంచమంతట ఒకే అధ్యక్షులు వుండేవారు. మిగతా దేశాలలో అధ్యక్షులు కాక

ఖాయిదీన్లు వుండేవారు. వారి కాలములోనే ఇది ముగిసినది. ఖుద్దాముల్ అహ్మదియ్యకు అంతర్జాతీయ స్థాయిలో వీరే తుది అధ్యక్షులుగా నుండిరి. ఈ కాలము ముగిసిన తరువాత వారు ఎంతో నిరాడంబరతతో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే (రహ్మ) గారికి ఒక ఉత్తరము వ్రాసిరి. సమాధానముగా హుజూర్ ఇట్లు వ్రాసిరి. మీరు అనవసరముగా ఉత్తరములో పశ్చత్తాపమును వ్యక్తపరచితిరి. సిగ్గు పడాల్సినదేముంది. అల్లాహ్ కృప వలన మీరు చాలా మంచి కాలము గడిపినారు. చాలా కఠన స్థితులలో ఉత్తము పద్ధతి, వివేకము, సాహసముతో పనిచేసినారు. అల్లాహ్ శుభము కలిగించుగాకా! అందుకే మీరు అన్సారుల్లాహ్‌లో చేరిన తరువాత కూడ మీకు ఒక సం॥ సేవ చేయుటకు అనుమతించబడెను. యోగ్యత లేనిచో ఇట్లు జరిగేది కాదు. ముమ్ముందు కూడ అల్లాహ్ తాల మీకు సంస్థ నిస్వార్థ సేవ చేయు అనుగ్రహము కలిగించుగాక!. ఖాలిద్ సైఫుల్లాహ్ గారు ఇట్లు వ్రాసిరి. అధ్యక్షులు మహ్మూద్ గారు ఇట్లు చెప్పేవారు, నేను రబ్వా చదువుకొనుటకు వచ్చినప్పుడు నాతో వేరే బాలలు కూడ యుండిరి. హజ్రత్ మస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ను కలవడానికి పోయినప్పుడు హుజూర్ మంచము పై పడుకొని యుండిరి. మేము దగ్గరే నేల పై కూర్చొని యుంటిమి. హుజూర్ మాకు సమర్పణ త్యాగము గురించి తెలుపు చుండిరి. నేను అందరికంటే ఎక్కువ హుజూర్ దగ్గరున్నందుకు నా పై తన హస్తము వాల్చి యుండిరి. అల్లాహ్ వివేకము! ఇతర బాలులందరు వాతావరణ కఠనము, ఆహారము భరించలేక తిరిగి ఇంటికి వెళ్ళిపోయిరి. నేనొక్కడిని మాత్రమే అల్లాహ్ కృపానుసారము విద్య, సమర్పణను పూర్తి చేసితిని. ఇది హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ముట్టుకొన్నందుకు జరిగెను. ఖాలిద్ సైఫుల్లాహ్ గారు ఇట్లు వ్రాసిరి. కీ.శే. అధ్యక్షులు చాలా మేధావి సంబంధము ఏర్పరచు, కొనసాగించు నైపుణ్యము కల్గియుండిరి. దానిని సంస్థ హితం కొరకు ఉపయోగించేవారు. దీని ఫలితముగా ఇమిగ్రేషన్ పని పాకిస్తాన్ అహ్మదీయులకు చాలా సులువైనది. వారు ఆస్ట్రేలియా వచ్చినపుడు కొన్ని వందలలో వున్న సంస్థ వేలకు చేరినది. ఈ అభివృద్ధి కొనసాగుచున్నది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహు ఆదేశానుసారము ఆస్ట్రేలియాలోని అన్ని పెద్ద నగరములలో నివాసముండు ఏర్పాట్లు చేసిరి. ఇప్పుడు ప్రతి రాష్ట్ర రాజధానిలో గట్టి సంస్థ ఏర్పాటైనది. విశాల, అందమైన మసీదులు, మిషన్ హౌజ్‌లు ఏర్పాటైనవి. సిడ్నీ లో కూడ మసీదు బైతుల్ మహ్దీ తో పాటు ఖిలాఫత్ సెంటనరి హాల్, మిషన్ హౌజ్ గలదు.ఒక గెస్ట్ హౌజ్ గలదు. ఒక గెస్ట్ హౌజ్ కూడ ఇప్పుడు నిర్మించబడుచున్నది. మెల్‌బోర్న్‌లో కూడ మసీదు నిర్మించబడినది.ఎడ్ ల్యాండ్‌లో కూడ సంస్థ కార్యాలయము గలదు. సెంబ్రాలో మసీదు కొరకు భూమి కొనుటకు ప్రయత్నము జరుగుచుండెను. తొందరలోనే లభించును. ఆస్ట్రేలియాలో వారి ప్రగతికి అల్లాహ్ కృపానుసారము ఎంతో చేసిరి. ఆస్ట్రేలియా నేషనల్ తర్బియ్యత్ ఇమ్రాన్ అహ్సన్ గారిట్లు వ్రాసిరి 1991 నుండి అధ్యక్షులు గారు ఆస్ట్రేలియా లో మిషనరీ ఇంచార్జ్ అధ్యక్షులుగా సేవలందించుచున్నారు. జమాత్ ఇప్పటికి తక్కువే వున్నను వారి కాలములో పెద్ద ప్రాజక్టులు నిర్మితమై పూర్తయినవి. విక్టోరియా అధ్యక్షులు తన వివరణాత్మక ఉత్తరములో ఇట్లు వ్రాసిరి.అధ్యక్షుల వారి వివేకమునకు చిన్న చిన్న విషయములో మార్గదర్శకము, దూరదృష్టి సంఘటనలు ప్రతి వ్యక్తి నాలుక పై గలవు అధ్యక్షుల వారి వద్ద పాత బండి యుండెను.ఆమిల సమితి పదే పదే చెప్పినను, నేను కూడ స్వయంగా చెప్పినను మంచి బండి తీసుకోలేదు. ఎల్లప్పుడు ఇతరులకు మంచి బండ్లు ఇప్పించినారు. కాని తన గురించి ఆలోచించ లేదు.వారి కుమార్తె ఇట్లు వ్రాసెను, మేము దుస్తులు తీసుకొచ్చేవారము.సౌకర్యవంతమైన దుస్తులు ధరించవలెను.

కాని ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరము లేదనే వారు. సంస్థ ఖర్చులు చాలా జాగ్రత్తగా చేసేవారు. జ్ఞాపక శక్తి చాలా ఎక్కువగా వుండెను. సంస్థ సభ్యులను పేర్లతో పిలిచే వారు. వారి సామర్థ్యములను వినియోగించే దైవ ప్రాపిత నైపుణ్యము వారికి వుండెను.

ఒక స్త్రీ తాహిరా అత్హర్ గారు ఇట్లు తెలిపిరి, కొన్ని రోజుల క్రితం ఆస్ట్రేలియా వార్షిక సభ ముగిసెను. మసీదులో నివాసమున్న అతిథులకు, సభలో వచ్చేవారికి మంచి మర్యాదలు చేయవలెనని ఆజ్ఞాపించేవారు. ప్రార్థనల గురించి చాలా ఆతేశాలిచ్చేవారు. మన ముద్రణాలయ ఇంచార్జ్ నాతో ప్రాయాణములో కూడ ఉన్న ఆబిద్ వహీద్ ఇట్లనిరి, ఆస్ట్రేలియా గత ప్రయాణములో గౌ॥ మహ్మూద్ బంగాలీ గారిని దగ్గరి నుండి చూసే అవకాశము లభించెను. పూర్తి ప్రయాణములో వారు అనారోగ్యముతో బాధపడినను చిన్న చిన్న విషయాల పట్ల జాగ్రత్త వహించేవారు. ఉ॥ ఒకసారి రాత్రి భోజనములో మాకు రెండవ రోజు కూడ ఒకే కూరగాయలు వండించిరి. ఈ విషయమును మీము ఆలోచించలేదు. కాని బంగాలీ గారు ఈ విషయమును గుర్తించిరి. అనారోగ్యముగా నున్నను. స్వయాన వంటశాలలోనికి వెళ్ళి ఆతిథ్య బాధ్యులతో ఇట్లనిరి. ఇచట వేరే కూరగాయలు దొరకవని ఒకటే ఇచ్చుచున్నారా! ఈ విధంగా అన్ని విధాలా అతిథుల పట్ల జాగ్రత్తలు తీసుకొనే వారు. ఇదేగాక వారి స్వభావము లో చాలా వరకు నిరాడంబరత యుండేది. తను విద్య, అనుభవము గల వారైనను ప్రెస్, మీడియా గురించి నాతో సలహాలు తీసుకొనుట లో చిన్నతనము భావించేవానే కాదు. సంస్థ విధానమును గౌరవించేవారు. ఖిలాఫత్ ను అమితంగా ప్రేమించేవారు. గౌ॥ అతావుల్ ముజీబ్ రాషిద్ ఇమామ్ మసీద్ లండన్ ఇట్లనిరి. చాలా విశ్వసనీయత ధార్మిక, నిరాడంబరత గల మానవులు 2004 సం॥ లో ఆస్ట్రేలియా లో ఒక నెల ప్రయాణము చేసే అవకాశము లభించెను. ఆ సమయంలో వారి అనేక విశిష్టతలు నాకు తెలిసినవి. అన్నిటికంటే వారికి ఖిలాఫత్ తో ప్రేమ, విధేయత యుండెను. ఉ॥ నడకలో ఈ అంశముపై తరచు మాట్లాడుకునే వారము. సంస్థ ప్రగతి, సంస్థ కార్యక్రములలో పాల్గొనను. సంబంధము గురించి మాట్లాడునేవారము ఇంకా చాలా లోపాలున్నవని చాలా బాధతో చెప్పేవారు. ప్రయాణము లో వెళ్ళుచున్నపుడు. ప్రతి జమాత్ గురించి ఏ ఏ విషయాల వైపు దృష్టి సారించాలో చెప్పేవారు.

జమాత్ నాసిర్ హాస్టల్ నుంచి వారు సంస్థ సేవను ప్రారంభించిరి. తర్వాత స్థానిక ఖుద్దాముల్ అహ్మదియ్య నిర్వహకులుగా నుండిరి. మరల 79వ వార్షిక ఇస్తిమా సమయమున కేంద్ర మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య అధ్యక్షులు గా భాధ్యతలు స్వీకరించిరి. 1979-80 నుండి 1988-89 సుమారు 10 సం॥ ఖుద్దాముల్ అహ్మదియ్య అధ్యక్షులు గా నుండిరి. అంతర్జాతీయ స్థాయిలో ఖుద్దాముల్ అహ్మదియ్య అధ్యక్షులుగా వారు పని చేసిరి. ఆ తరువాత విడివిడిగా సమితులు ఏర్పాటై నవి. ఇస్లాహ్ వ ఇర్షాద్ శాఖలో కూడా సేవ చేసినారు. 28-జూన్ 1991 నుండి తుది శ్వాస వరకు ఆస్ట్రేలియా అధ్యక్షులుగా సేవ చేయు అనుగ్రహము కలిగెను. అల్లాహ్ వారిని కరుణించుగాక! వారి స్థానము పెంచుతూ పోవు గాకా! నిస్సందేహముగా నిస్వార్థముగా తమ శక్తులన్నిటిని ఉపయోగించి సంస్థ సేవ చేసేవారు. తమ ఆరోగ్యమును మరో అవరోధమును లెక్క చేయ లేదు. నా గత ప్రయాణములో కూడ ఆరోగ్యము బాగా లేకున్నను ప్రతి విషయమును పర్యవేక్షించిరి. వారు ఖిలాఫత్ కు గొప్ప సహాయకులుగా నుండేవారు. అటువంటి ఉదాహరణలు చాలా అరుదు. వారు పోవటంతో ఆస్ట్రేలియా సంస్థలో కొరత ఏర్పడినను దైవ సంస్థలను అల్లాహ్ యే నడిపించునను. ఆ కొరతను అల్లాహ్ స్వయాన పూరించును. అల్లాహ్ వారిని కరుణించుగాకా! ఆమీన్